


# చిత్రగుప్త వ్రతము

## కర్మ రాహిత్యము - అమృతత్వ ప్రాప్తిని ప్రసాదించే

# చిత్రగుప్త వ్రతము

**ఈ** భౌతిక జగత్తు కన్నా ఉన్నతమయినది మరియు దానికి ఆధారభూతమైనది ఆధ్యాత్మిక జగత్తు. ఆధ్యాత్మిక జగత్తుకే ఆధారభూతమయిన రెండు సిద్ధాంతాలు కలవు. ఒకటి ''కర్మ సిద్ధాంతము'', రెండవది మొదటి దానికనుగుణమైనది "పున: జన్మ సిద్ధాంతము". కర్మ పరిపక్వమయితే గానీ సాధారణ మానవునికి శరీరధారి అయిన గురువు లభించదు. అలాగే సాధన అనే కర్మ పరిపక్వమయితే గానీ తాను కూడా అఖండమయిన గురుత్వం నుంచి వెలువడే ఒక కాంతి పుంజము అని అనుభూతి చెందలేడు.

భౌతిక జగత్తులో జరిగే సమస్త చర్య – ప్రతి చర్యలకు మూలము కర్మ సిద్ధాంతము. అటువంటి విస్తారమయిన, బహులోతైన కర్మలకు ఆదిదేవుడు చిత్రగుప్తుడు. ఈ చిత్రగుప్తుడు బ్రహ్మదేవునిచే సూర్యుని నుండి సృజింపబడినవాడు మరియు యమధర్మరాజుకు అనుంగు సోదరుడు. సమస్త కర్మలకు అధినాయకుడు మరియు కేతగ్రహానికి అధిదేవత. కేతువు మనకు జ్ఞాన ప్రదాత. కర్మ విజ్ఞానము తెలుసుకొని, కర్మ రాహిత్యము గావించుకుంటూ, విశుద్ధమయిన జ్ఞానాన్ని అందుకుంటూ పరిణామక్రమంలో ముందుకు వెళ్ళడమే ఈ "చిత్రగుప్త వ్రతము"లోని ఆంతర్యము.

గరుడ పురాణములో "చిత్రగుప్త" అను పేరు గల దేవత యొక్క వివరణ ఉన్నది. చిత్రగుప్తుడు ప్రతి జీవి యొక్క పాప, పుణ్యములు, మంచి చెడులను, కర్మల వివరణను వ్రాస్తూ ఉంటాడని తెలియజేయబడినది. అలాగే ఆయా కర్మల ఫలితాలను నిర్ధారిస్తాడని చెప్పబడినది. నేటి కాలములోని ఆధునికులు, హేతువాదులు, నాస్తికులు ఈ విషయాలన్నింటినీ కొట్టిపారేస్తుంటారు. ఈ భూమి మీద 84 లక్షల రకాల ప్రాణులున్నవి. అందులో మానవ జాతి సంఖ్యే వెయ్యి కోట్ల పైన ఉంటుంది. మిగతా ప్రాణుల సంఖ్యను కూడా లెక్కిస్తే సంఖ్యా శాస్త్రానికి అందనంత ఉంటుంది. ఇంత అసంఖ్యాకమయిన ప్రాణుల ద్వారా ప్రతిక్షణము చేయబడే కర్మలను కల్పకల్పాంతముల వరకు వ్రాయడం అనేది ఎలా జరుగుతుందని వీరి వాదన. ఈ ప్రశ్నలకు సమాధానము నేటి విజ్ఞాన శాస్త్రములోనే వెతుక్కోవచ్చు. కంప్యూటర్స్‌లో వాడబడే చిప్స్, మెమరీకార్డ్స్, పెన్‌డ్రైవ్స్ చాలా చిన్నవిగా ఉంటూ భారీ సమాచారాన్ని పొందుపరచుకోగలవు. కావలసిన సమాచారాన్ని కోరుకున్న విధంగా అందించగలవు. చిన్న స్పేస్‌లోనే పెద్ద పెద్ద సమాచారాన్ని నిల్వచేయడం, విశ్లేషణ, పరిష్కారాలు చేయగలిగినప్పుడు పరమ శూన్యములో చైతన్యముగా ఉండే దేవతాశక్తులకు సాధ్యం కానిది ఏముంటుంది. భారతీయ ఋషులకు ఈ విజ్ఞానము పూర్తిగా తెలుసు. మనిషి తలలోని నుదుటి భాగములో కర్మరేఖలు బ్రహ్మ చేత లిఖింపబడునని తెలుపబడినది. గ్రామ్‌ఫోన్ రికార్డులలో రేఖల రూపంలో పాటలు పొందుపరచబడినట్లు ఈ రేఖలలో మన కర్మలు నిక్షిప్తం చేయబడుతాయని, ఈ కర్మ రేఖలు కర్మ ఫలము అందించకుండా తొలగదని మన సాహిత్య గ్రంధాలలో చెప్పబడినది. డాక్టర్ వీబెన్స్ తలలో ఉన్న 'గ్రే మాటర్' (గోధుమ రంగు క్రొవ్వు పదార్థం)ను సూక్ష్మదర్శినుల సహాయంతో పరిశీలించినప్పుడు అక్కడ ఒక్కొక్క పరమాణువులో లెక్కలేనన్ని రేఖలు కనిపించాయి. గుప్తంగా ఉండే రేఖలపై చిత్రముగా కర్మలు రికార్డ్ చేయబడుచున్నవి. ఇదంతా మానవుని అంత: మనసు (Sub Conscious Mind) చేసే పని. ఇది చాలా నిష్పాక్షికముగా పనిచేస్తుంది. చిత్రగుప్తునికి పక్షపాతము లేదు. మనిషి యొక్క జీవాత్మ, విశ్వాత్మలో అంతర్భాగమయినట్లు, మానవుని అంత:మనసు విశ్వ అంత: చేతనలో భాగమే. మనిషి యొక్క మనసు బుద్ధిగా మారి చిత్తములోకి వెళ్తుంది. మనిషి బంధ మోక్షాలకు మనస్సే కారణం. మనిషి చిత్తము దైవీ ప్రణాళికకు అనుగుణ్యంగా మారితే మానవుడు, మాధవుడుగా మారిపోతాడు. చిత్తమును మార్చుకునే దైవిక ప్రక్రియ "చిత్రగుప్త వ్రతము".

ఇతిహాసములలో మానవ శరీరమును రథముతో పోల్చారు. ఈ రథమునకు పంచ జ్ఞానేంద్రియాలు అశ్వములు. వాటిని నియంత్రించే కళ్లెము మనస్సు. బుద్ధి ఈ కళ్ళెమును పట్టుకొని రథసారధిలా నడిపిస్తుంది. ఈ శరీర రథములో ప్రయాణించే 'ఆత్మ' ఈ రథమునకు యజమాని. మనస్సు చంచలమయినది. ఒక్కచోట నిలవదు. ఎక్కడెక్కడికో వెళ్లిపోతుంటుంది. మనస్సును అలాగే వదిలేస్తే అది రకరకాల అలవాట్లను, ఆ అలవాట్లను వ్యసానలుగా మార్చేస్తుంది. గొప్ప

గొప్ప యోగులు సైతం మనస్సును లొంగదీసుకోవడం కష్టమయిన పని అని చెప్తారు. శ్రీరాముడు రావణాసురుణ్ణి సంహరించడానికై అవతరించాడు. కాని శ్రీరాముడు తన జీవితంలో చేసిన మొదటి రాక్షస వధ తాటకిని చంపడం. తాటకి స్త్రీ. అబల. కానీ తాటకికి జన్మత: వెయ్యి ఏనుగుల బలము ఉంటుంది. ఓ వైపు అబల అంటే బలము లేనిదిగా మరోవైపు వెయ్యి ఏనుగుల బలము కలదిగా ఉండే లక్షణము ఒక్క మనస్సుకే ఉంటుంది. శ్రీరాముడు స్త్రీని చంపడము అని కాదు. బలమయిన మనస్సును తన స్వాధీనములోకి తెచ్చుకోవడం. మనస్సుపై ఆధిపత్యముతో శ్రీరాముడు రామాయణ మహాత్కార్యాలన్నీ సాధిస్తూ చివరికి రావణాసురుడిని చంపివేస్తాడు. మనము కూడా స్వాధీనమయిన మనస్సుతో మంచి అలవాట్లను వ్యసనాలుగా మార్చుకుని జీవిత లక్ష్యాలను, సంకల్పాలను నెరవేర్చుకోవాలి. కర్మలలో చిక్కుకుని బాధలు, కష్టాలు పడుతూ అస్తవ్యస్తముగా జీవించే బదులు ఆత్మశక్తితో ప్రకృతికి అనుగుణ్యముగా జీవిస్తూ మన సంకల్పాలు నెరవేర్చుకునేందుకు మనకు చిత్రగుప్త అర్చన అందజేయబడినది. చిత్రగుప్త వ్రతము మంచి మనస్సు, సద్బుద్ధి, చిత్తమును ప్రసాదిస్తుంది. మానసిక రుగ్మతలు తొలగుతాయి. కుటుంబంలో సత్సంబంధాలు నెలకొంటాయి. చక్కని ఆరోగ్యంతో జీవిస్తారు.

మనస్సును నిగ్రహించడానికి మన ప్రయత్నంతో పాటు భగవంతుని అనుగ్రహం కావాలి. పురాణాల్లో దేవతలు, రాక్షసులు పాల సముద్రాన్ని మథించే సమయంలో మాత్రమే కలుస్తారు. మందర పర్వతమును కవ్వముగా, వాసుకి సర్పమును తాడుగా చేసుకుని పాలసముద్రము మథించబడినది. పాల సముద్రము అంటే మన మనస్సు. ఈ మనస్సు మాయ చేత కప్పబడి ఉంటుంది. నిత్యము, నిరంతరము ఉచ్ఛ్వాస నిశ్వాసలనే తాడును (వాసుకి), నామస్మరణము అనే కవ్వముతో చిలికితే మాయ తొలగిపోయి, ధ్యానస్థితిలో ఉంటూ మెల్ల మెల్లగా ఆత్మ పరమాత్మ చేతనత్వంలో కలుస్తుంది. ఆనందస్థితి పొందగలుగుతుంది. అమృతాన్ని సేవిస్తుంది.

అతి రహస్యమయిన ఈ చిత్రగుప్త వ్రతమును శివుడు, కుమారస్వామికి తెలిపాడు. ఈ వ్రత మహాత్యము, వ్రత విధానము నూత మహాముని ద్వారా లోకానికి అందజేయబడినది. ఈ వ్రతము అత్యంత మహాత్త్వపూర్ణమయినది. జీవిత లక్ష్యాలను సాఫల్యం గావించే శక్తి ఈ వ్రతం ద్వారా లభిస్తుంది. చిత్రగుప్త వ్రత ఫలితంగా మిగతా అన్ని వ్రతాల ఫలాలు త్వరగా సిద్ధిస్తాయి. చిత్రగుప్తుని నాలుక కాలసర్పము. కాలుడు అంటే యముడు. అలాగే కాలుడు అంటే కాలాన్ని నియంత్రించే ఈశ్వరుడు. ఈ వ్రతము ద్వారా మనము ఈశ్వరుణ్ణి అర్చిస్తాము. కర్మసాక్షిగా సూర్యుడిని పూజిస్తాము. కాలసర్పము – వాసుకి యొక్క శిరస్సు కేతువుగా తీసుకుంటే కేతు గ్రహ అధిదేవత చిత్రగుప్తుడు. అందుకే ఈ వ్రతంలో కేతు కవచము. కేతు అష్టోత్తరముతో కేతువును పూజిస్తాము. ఈ చిత్రగుప్త వ్రతము ద్వారా మనము గత జన్మల కఠినమయిన కర్మ ఫలితాలను, అవరోధాలను సులభముగా అధిగమిస్తాము. చిత్రగుప్తుడు కేతు గ్రహానికి అధిదేవత. ఆధ్యాత్మిక ప్రగతికి, కేతు గ్రహము ఎంతో తోడ్పడుతుంది. చిత్రగుప్త వ్రతము ద్వారా కేత గ్రహ దోషాలను కూడా నివారింపజేసుకుంటాము.

జీవుని వెనుక అతని కర్మలను అనుసరించి ఫలము తయారు చేయు ఒక కఠోర వ్యవస్థ ఉన్నదని తెలుసుకొని ఆత్మపై పేరుకొని ఉన్న పాప సంస్కారాలు, ప్రారబ్ధకర్మలను తొలగించుకొనుటకు చిత్రగుప్త వ్రతము ఆచరించాలి. మాఘ మాసపు రాశి సంక్రమణ రోజున వ్రతము ఆచరించి ప్రతి నెలా రాశి సంక్రమణ రోజున విధిగా ఈ వ్రతమును చేసుకోవాలి. శ్రీ చిత్రగుప్త మహారాజును, కేతు, యమ, సూర్య దేవతలను దేవావహనము చేసి షోడశోపచార పూజలచే సేవించాలి. వ్రత కథను ఆలకించాలి. షోడశోపచార పూజా విధానము మానవునిలో చంద్రుని పదహారు కళలను వికసింప చేసుకునే విజ్ఞానము. కేతువు జ్ఞాన ప్రదాత. సూర్యుడు యోగ విద్యను మనకు ప్రసాదిస్తాడు. యముడు అమరత్వాన్ని, అమృతత్వాన్ని ఇస్తాడు. ఇలా అనేక భౌతిక, ఆధ్యాత్మిక లాభాలను కలిగించే "చిత్రగుప్త వ్రతము"ను ప్రతి ఒక్కరూ ఆచరించి సకల శుభములు పొందెదరు గాక.

**దేవికం దైహికం చపి భౌతికంచ తథైవ హి ।**
**అయాతి స్వయ మహుతో దు:ఖానామేష సంచయ: ॥**

దైవిక, శారీరక, భౌతిక ఈ మూడు దు:ఖములు స్వయముగా పిలుచుటవలనే వచ్చును. (కర్మానుసారము).

**కర్మాగతి టారే నాహి టరై**
**గురు వశిష్ఠ పండిత బడ్ జ్ఞాని**
**రచి పచి లగన్ ధరై ।**

**పితా మరణ్ ఔర్ హరన్ సియాకో**
**వన్‌మే విపత్తి పరే ॥**

ఈ మూడు నుండి దేవముని, దేవ దానవులు ఎవరూ తప్పించుకోలేరు. భగవంతుడైన రాముడు కూడా ఈ కర్మ మార్గము నుండి తప్పించుకొన లేకపోయెను. సూరదాస్ దీనిని గురించి ఈ విధముగా చెప్పెను.

**కాహు నకోవు దు:ఖ సుఖకర్ దూతా ।**
**నిజ నిజ కర్మ భోగ్ సబ్ భ్రాతా ॥**

ఏ ప్రాణి లేక ఏ పదార్థము ఎవరికి దు:ఖము ఇచ్చు శక్తిని కలిగి ఉండదు. ప్రతి వారు తమ కర్మలకు తామే ఫలితము అనుభవించుచుందురు.

**పంచోపచార పూజ :**

**1. పవిత్రీకరణము :**

ఎడమచేతిలో నీటిని తీసుకొని, మీ నడుము, మెడ, శిరస్సు నిటారుగా ఉంచి కుడి తొడపై పెట్టుకొని, కుడిచేతితో ఎడమచేతిని మూసి **గాయత్రీ మంత్రంతో** ఆ నీటికి గంగాజలం యొక్క పవిత్రతను చేకూరుస్తాం. ఆ జలమును శిరస్సున (క్రింది మంత్రము చదువుతూ) చల్లుకొనవలెను.

**ఓం అపవిత్ర : పవిత్రోవా సర్వావస్థాంగతో పివా ।**
**య: స్మరేత్పుండరీకాక్షం సబాహ్యాభ్యంతర: శుచి: ॥**
**ఓం పునాతు పుండరీకాక్ష: పునాతు పుండరీకాక్ష: పునాతు :**

**బావన :** నా యొక్క బాహ్య – అంతరంగమందు, నా భౌతిక – స్వప్న – సుషుప్తి స్థితులలో పుండరీకాక్షుని యొక్క పూర్ణ రక్ష నాకు కలుగుతుంది.

**2. ఆచమనం :**

వాక్కు, మనస్సు, అంత:కరణ ఈ మూడు శుద్ధి కావటానికి మూడుసార్లు మంత్రపూరిత జలంతో ఆచమనం చేయాలి.

**ఓం అమృతోపస్తరణమసి స్వాహా ॥**

**భావన :** స్వాహా అంటూ త్రాగుతూ నాలోకి **సద్భావనల**కు ప్రతీకలైన **నీలిరంగు** కిరణాలు ప్రవేశించుచున్నాయి.

**ఓం అమృతాపిధానమసి స్వాహా ॥**

**భావన :** స్వాహా అంటూ త్రాగుతూ నాలోకి **సమృద్ధి**కి ప్రతీకలైన **పసుపురంగు** కిరణాలు ప్రవేశించుచున్నాయి.

**ఓం సత్యం యశ: శ్రీర్మయి శ్రీ: శ్రయతాం స్వాహా ॥**

**భావన :** స్వాహా అంటూ త్రాగుతూ నాలోకి **సత్కర్మ**లకు ప్రతీకలైన **ఎరుపు** రంగు కిరణాలు ప్రవేశించుచున్నాయి.

**3. శిఖాబంధనము :**

**ఓం చిద్రూపిణి మహామాయే దివ్యతేజ: సమన్వితే ।**
**తిష్ఠదేవీ శిఖామధ్యే తేజోవృద్ధిం కురుష్వమే ॥**

**భావన :** కుడిచేతి యొక్క ఉంగరం వ్రేలు, మధ్య వ్రేలు మరియు బ్రొటన వ్రేలును కలిపి (గోముఖీ ముద్ర) తడిచేసుకొని శిఖ మీద ఉంచి, మంత్రోచ్చారణ చేస్తూ, నాకూ, గురుదేవులకు సంబంధం ఏర్పడుతున్నది అనే భావన చేయాలి.

**4. ప్రాణాయామము :**

**ఓం భూ: ఓం భువ: ఓం స్వ: ఓం మహ: ఓం జన: ఓం తప: ఓం సత్యం ।**
**ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోన: ప్రచోదయాత్ ॥**
**ఓం ఆపోజ్యోతి రసో అమృతం బ్రహ్మభూర్భువ:స్వ: ఓం ॥**

ఈ మంత్రం పఠించిన తరువాత 3 సార్లు శ్వాసను దీర్ఘంగా తీసుకుని వదులుతూ ఉండాలి.

**మొదటి శ్వాస తీసుకుంటూ భావన :-**

**నీలిరంగు** కిరణాలు నాచుట్టూ ఆవరించి ఉన్నాయి. **సద్భావనలు** నాలోకి ప్రవేశిస్తున్నాయని భావన చేయాలి.
మొదటి శ్వాసను విడచిపెడుతూ నాలోని **దుర్భావనలు** బయటకుపోతున్నాయి.

**రెండవశ్వాస తీసుకుంటూ భావన :-**

**పసుపురంగు** కిరణాలు నాచుట్టూ ఆవరించి ఉన్నాయి. నాలోకి **సమృద్ధి** ప్రవేశించుచున్నది.
రెండవ శ్వాస విడుస్తూ **లేమి, అభావము** నా నుండి దూరమయ్యాయి అనే భావన చేయాలి.

**మూడవశ్వాస తీసుకుంటూ భావన :-**

**ఎరుపురంగు** కిరణాలు నాచుట్టూ ఆవరించి ఉన్నాయి. నాలోకి **సత్కర్మలు** ప్రవేశిస్తున్నాయి.
మూడవశ్వాసను విడుస్తూ నాలోని **నిరుత్సాహం** వదిలివేస్తున్నాను అనే భావన చేయవలెను.

**5. న్యాసము :**

ఎడమచేతిలో నీరు తీసుకుని, కుడి చేతితో దానిని మూసి ఉంచి కుడితొడపై ఉంచి గాయత్రీ మంత్రం ఒక్కసారి పఠించాలి. ఆ నీరు పవిత్రమైనదని భావించాలి. ఆ తరువాత కుడిచేతి ఉంగరం వ్రేలు, మధ్య వ్రేలు మరియు బ్రొటన వ్రేలును కలిపి (గోముఖీ ముద్ర) నీటితో తడిచేసుకొని ముందు

ఎడమవైపు, ఆ తరువాత కుడివైపు అవయవములను మంత్రోచ్చారణ చేస్తూ స్పృశించాలి.

**ఓం వాఙ్మే ఆస్యే స్తు (రెండు పెదవులు)**

**భావన :-** నా యొక్క వాక్కును ఇతరులకు ప్రేరణ, ఉత్సాహం ఇచ్చేటట్లు ఉపయోగిస్తాను (3 సార్లు)

**ఓం నసోర్మే ప్రాణో స్తు (రెండు నాసికా రంధ్రములు)**

**భావన :-** గురువు యొక్క సుసంస్కారాలు నాలోకి ప్రవేశిస్తున్నాయి (3 సార్లు)

**ఓం అక్ష్ణోర్మే చక్షురస్తు (రెండు నేత్రములు)**

**భావన :-** గురువు యొక్క దివ్యరూపాన్నే నేను దర్శిస్తాను (3 సార్లు)

**ఓం కర్ణయోర్మే శ్రోత్రమస్తు (రెండు చెవులు)**

**భావన :-** నా చెవుల ద్వారా గురువు యొక్క దివ్యవాణిని వింటాను (3 సార్లు)

**ఓం బాహ్వోర్మే బలమస్తు (రెండు భుజములు)**

**భావన :-** గురుప్రణాళిక సంబంధిత సేవకై ఈ చేతులను ఉపయోగిస్తాను. (3 సార్లు)

**ఓం ఊర్వోర్మే ఓజోస్తు (రెండు తొడలు)**

**బావన :-** నా కాళ్ళను గురు ప్రణాళిక యొక్క ప్రచార కార్యక్రమం కొరకు వినియోగిస్తాను.(3 సార్లు) మిగిలిన నీటిని కుడిచేతిలోకి మార్చుకుని క్రింది శ్లోకము పటిస్తూ శిరస్సునుండి శరీరమంతా చల్లుకోవాలి.

**ఓం అరిష్టానిమే అంగాని తనుస్తన్వామే సహసంతు**

**భావన :-** ఈ శరీరాన్ని పూర్తిగా గురు ప్రణాళికకై సమర్పిస్తాను.

**6. పృథ్వీ పూజనము :**

**ఓం పృథ్విత్వయా ధృతాలోకా, దేవిత్వం విష్ణునాధృతా**
**త్వం చ ధారయ మాం దేవి, పవిత్రం కురుచాసనమ్ ॥**

ఈ మంత్రం చదివి పూలు, అక్షింతలు, నీరు తీసుకొని పృథ్వీ దేవిని పూజించాలి. పుడమి తల్లికి నమస్కారం చేయాలి.

**భావన :-** మానవులందరూ పూవుల వలె ఎపుడూ నవ్వుతూ ఉండాలని-పువ్వులు, అన్ని వనరులు సమకూరాలని -అక్షింతలను, నీటిని సమర్పిస్తూ ప్రతి ఒక్కరు పవిత్రంగా జీవించాలని ఆకాంక్షిస్తాం.

**7. సంకల్పము :**

ఓం విష్ణుర్విష్ణుర్విష్ణు: శ్రీమద్భగవతో మహాపురుషస్య విష్ణోరాజ్ఞాయా ప్రవర్తమానస్య అద్య శ్రీబ్రాహ్మణో ద్వితీయె పరార్ధే శ్రీశ్వేతవారాహకల్పే, వైవస్వత మన్వన్తరే, భూర్లోకే జంబూద్వీపే భరతవర్షే భరతఖండే ఆర్యావర్త్యైకదేశాన్తర్గతే, శ్రీశైలస్య ఈశాన్యప్రదేశే....... క్షేత్రే...... సంవత్సరే...... ఆయనే...... మాసే...... పక్షే...... తిథౌ...... వాసరే...... గోత్రోత్పన్న:.....నామా హం సత్ప్రవృత్తి సంవర్ధనాయ, దుష్ప్రవృత్తి ఉన్మూలనాయ, లోకకళ్యాణాయ, ఆత్మకళ్యాణాయ, వాతావరణ పరిష్కారాయ, ఉజ్వల భవిష్య కామనా పూర్తయే సకల గురుసత్తా అనుగ్రహ సిద్ధ్యర్థమ్, **సర్వవాంచితార్థ ఫల సిద్ధ్యర్థం** చిత్రగుప్తయమ సూర్యనారాయణ దేవతా ఉద్దిశ్య చిత్రగుప్తయమ సూర్యనారాయణ దేవతా ప్రీత్యర్థం స్కాంద పురాణోక్తకల్ప ప్రకారేణ యావచ్ఛక్తి ధ్యానా ఆవాహనాది షోడశోపచార పూజాంకృత చిత్రగుప్త వ్రతం అహం కరిష్యే!

**8. చందన ధారణ :**

**ఓం చందనస్య మహత్పుణ్యం, పవిత్రం పాపనాశనం ।**
**ఆపదాం హరతే నిత్యం, లక్ష్మీస్తిష్ఠతి సర్వదా ।**

కుడిచేతి ఉంగరం వేలితో చందనం తీసుకుని నుదుట (కనుబొమ్మల మధ్య) ధరించాలి. మస్తిష్కాన్ని శాంతంగా, శీతలంగా, సుగంధభరితంగా ఉంచవలసిన ఆవశ్యకతను చందనధారణ నిర్వర్తిస్తుంది. అంతరంగమందలి సద్భావన సుగంధము, తనకు, పరులకు, ఉల్లాసాన్ని కలుగజేస్తుంది. చందనము ఎలాగైతే తన సంపర్కములో ఉన్నవారికి సుగంధాన్ని అందచేస్తుందో అలాగే నేను, గురుదేవుల కార్యక్రమములను సమాజానికి అందచేస్తాను.

**కలశ పూజనము :**

(జలతత్త్వానికి సంబంధించిన నియమాలను వరుణదేవతా శక్తులు అంటాము. థియోసఫీలో దీనిని ఆస్ట్రల్ ప్లేన్‌గా తెలుపుతారు).

**ఓంతత్త్వాయామి బ్రహ్మణా**
**వన్దమానస్తదాశాస్తే యజమానో హవిర్భి: ।**
**అహేడమానో వరుణేహ బోధ్యురుశ గ్వ్ం**
**సమానం ఆయు: ప్రమోషీ: ।**
**ఓం మనోజూతిర్జుషతామాజ్యస్య**
**బృహస్పతిర్యజ్ఞమిమం తనోత్వరిష్టం**
**యజ్ఞ గ్వ్ం సమిమం దధాతు ।**
**విశ్వదేవాస యిహ మాదయన్తామ్ ఓం ప్రతిష్ఠ ।**
**ఓం వరుణాయనమ: । వరుణ మావాహయామి, స్థాపయామి,**

**పూజయామి, ధ్యాయామి । గన్ధాక్షతపుష్పాణి ధూప దీప నైవేద్యం సమర్పయామి । తతో నమస్కారం కరోమి ॥**

**కలశ ప్రార్థన :**

**ఓం కలశస్య ముఖే విష్ణు: కంఠే రుద్ర: సమాశ్రిత: ।**
**మూలే తత్ర స్థితో బ్రహ్మా మధ్యే మాతృగణా: స్మృత: ॥**
**కుక్షౌ తు సాగరా: సర్వే సప్తద్వీపా వసుంధరా ।**
**ఋగ్వేదో థ యజుర్వేదో: సామవేదోహ్యథర్వణ : ॥**
**అంగైశ్చ సహితా సర్వే కలశన్తు సమాశ్రితా: ।**
**అత్ర గాయత్రి సావిత్రి శాన్తిపుష్టికరీ సదా ॥**
**త్వయి తిష్ఠన్తి భూతాని త్వయి ప్రాణా: ప్రతిష్ఠితా: ।**
**శివ: స్వయం త్వమేవాసి విష్ణుస్త్వం చ ప్రజాపతి: ॥**
**ఆదిత్యా వసవో రుద్రా విశ్వేదేవా: సపైతృకా: ।**
**త్వయి తిష్ఠన్తి సర్వే పి యత: కామఫలప్రదా: ॥**
**త్వత్ప్రసాదాదిమం యజ్ఞం కర్తుమీహే జలోద్భవ ।**
**సాన్నిధ్యం కురు మే దేవ ప్రసన్నో భవ సర్వదా ॥**

కలశంలోకి మొదట సూర్యభగవానుని ఆవాహనము చేయాలి.

**ఓం భాస్కరాయ విద్మహే దివాకరాయ ధీమహి**
**తన్నో సూర్య ప్రచోదయాత్ ॥**

ఓం శ్రీ సూర్య నారాయణ మూర్తియై నమ: ఆవాహయామి

పూజా మంటపంలో సూర్య నారాయణుడు, యమధర్మరాజు, చిత్రగుప్తుడు ఉన్న ఫోటోని తూర్పు వైపున ప్రతిష్టించుకోవలెను. వీలైతే ఇత్తడి లేక వెండి మీ తాహతును బట్టి విష్ణువు విగ్రహము (సూర్యుడి ముందు), శివుడి విగ్రహము (యమధర్మరాజు ముందర), ఇంకొక శివుడి విగ్రహము (చిత్రగుప్తుని ముందర) పంచామృతముతో అభిషేకించి, తిరిగి శుద్ధోదకముతో (మంచినీటితో) అభిషేకించి శుద్ధిగా తుడిచి, గంధము కుంకుములతో అలంకరించి పైన చెప్పిన విధముగా సూర్యుడు, యముడు, చిత్రగుప్తుని ముందుర స్థాపించవలెను.

స్థాపయామి, ధ్యాయామి, పూజయామి

గంధ, పుష్ప, ధూప, దీప, నైవేద్యం సమర్పయామి

యమధర్మరాజు దేవతా ఆహ్వానము

ఓం సూర్యపుత్రాయ విద్మహే మహాకాలాయ ధీమహి తన్నో యమ: ప్రచోదయాత్ ॥

యమధర్మరాజు దేవతాభ్యోనమ: ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి, పూజయామి గంధ, పుష్ప, ధూప, దీప, నైవేద్యం సమర్పయామి ॥ చిత్రగుప్త దేవతా ఆవాహనము ఓం కర్మలేఖకాయ విద్మహే కాలగణకాయ ధీమహి, తన్నో చిత్రగుప్త ప్రచోదయాత్ ॥ చిత్రగుప్తాయ నమ:, ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి, పూజయామి, గంధ, పుష్ప, ధూప, దీప నైవేద్యం సమర్పయామి.

**గణాధిపతి పూజ :**

పసుపుతో గణపతిని చేసి తమలపాకులో పెట్టి మండపముపై ఉంచవలెను. తదుపరి పసుపు వినాయకునిపై కొద్దిగా జలము జల్లుతూ ఈ క్రింది మంత్రము చదువవలెను. ఓం గణానాంత్వ గణపతి హవామహే కవింకవీ నామపమశ్రస్తవం జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్వత అనశ్శృణ్వన్నూతిని స్సీద సాదనమ్ శ్రీ మహాగణాధిపతయే నమ: ధ్యాయామి, ఆవాహయామి, నవరత్న ఖచిత సింహాసనం సమర్పయామి (అక్షితలు వేయవలెను) శ్రీ మహాగణాధిపతయే నమ: పాదయో: పాద్యం సమర్పయామి (చెంచాతో నీళ్ళు వినాయకునికి చూపించి ఒక గ్లాసులో పోయవలెను)

శ్రీ మహాగణాధిపతయే నమ: హస్తయో: అర్ఘ్యం సమర్పయామి (చెంచాతో వినాయకునికి నీళ్ల చూపించి ఒక గ్లాసులో పోయవలెను) ముఖేశుద్ధాచమనీయం సమర్పయామి శుద్ధోదక స్నానం సమర్పయామి (నీళ్ళు పుష్పములో చల్లవలెను). శ్రీమహాగణాధిపతయే నమ: వస్త్రయుగ్మం సమర్పయామి (అక్షితలు చల్లవలెను) శ్రీమహాగణాధిపతయే నమ: దివ్య శ్రీ చందనం సమర్పయామి (గంధం పుష్పముతో చల్లవలెను) శ్రీమహాగణాధిపతయేనమ: అక్షతాన్ సమర్పయామి॥ (అక్షితలు చల్లవలెను)

ఓం సుముఖాయనమ:
ఓం ఏకదంతాయ నమ:
ఓం కపిలాయ నమ:
ఓం గజకర్ణికాయ నమ:
ఓం లంబోదరాయ నమ:
ఓం వికటాయ నమ:
ఓం విఘ్నరాజాయ నమ:
ఓం గణాధిపాయ నమ:
ఓం ధూమకేతవే నమ:
ఓం గణాధ్యక్షా నమ:
ఓం ఫాలచంద్రాయ నమ:
ఓం గజాననాయ నమ:
ఓం వక్రతుండాయ నమ:

ఓం శూర్పకర్ణాయ నమ:

ఓం హేరంబాయ నమ:

ఓం స్కందపూర్వజాయ నమ:

ఓం సర్వసిద్ధి ప్రదాయకాయ నమ:

ఓం మహాగణాధిపతియే నమ:

నానావిధ పరిమళపత్ర పుష్ప పూజాం సమర్పయామి మహాగణాధిపత్యేనమ: ధూపమాఘ్రాపయామి (అగరవత్తుల ధూపం చూపించవలెను) ఓంభూర్భువస్సువ: ఓం తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియో యోన: ప్రచోదయాత్ సత్యం త్వర్తేన పరిషించామి అమృతమస్తు అమృతోపస్తరణమసి

**శ్రీ మహాగణాధిపతయే నమ:**

గుడోపహారం నివేదయామి (బెల్లం ముక్కను నివేదన చేయాలి) ఓం ప్రాణాయ స్వాహా, ఓం అపానాయ స్వాహా, ఓం వ్యానాయ స్వాహా, ఓం ఉదానాయ స్వాహా, ఓం సమానాయమ స్వాహా మధ్యే మధ్యే పానీయం సమర్పయామి (నీరు చూపించి గ్లాసులోకి వదలాలి) తాంబూలం సమర్పయామి, నీరాజనం దర్శయామి (తాంబూలమిచ్చి కర్పూరమును వెలిగించి చూపవలెను) ఓం గణానత్వగణపతి గ్ం హవామహే కవింకవీనాముపమశ్ర వస్తవం జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత అనశ్శృణ్వన్నూతిభి స్సేద సాదనమ్

శ్రీమహాగణాధిపతయే నమ:

సువర్ణ మంత్ర పుష్పం సమర్పయామి

ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి

అనయా మాయా కృత యథాశక్తి

పూజాయచ శ్రీ గణాధిపతి: సుప్రీత: సుప్రసన్నోవరదో భవతు । (అనుకొని నమస్కరించుకొని, దేవుని వద్ద గల అక్షితలు, పుష్పములు శిరస్సున ధరించవలసినది)

తదుపరి పసుపు గణపతిని కొద్దిగా కదిలించవలెను.

శ్రీ మహాగణాధిపతయే నమ:

యదాస్థానం ముద్వాస యామి

(శ్రీ మహాగణపతి పూజ సమాప్తం)

తదుపరి, చిత్రగుప్తయమ సూర్యనారాయణ ప్రాణప్రతిష్ఠాం కృత్వా, అథ పీఠపూజాం కృత్వా, ధ్యానమ్, ధ్యాయామి దేవం దేవేశం శరణాగత వత్సలమ్, సర్వకామ ప్రదం దేవమ్ సర్వసంవత్ప్రదం ముదా

చిత్రగుప్త యమ సూర్యనారాయణ దేవతాభ్యోనమ: ధ్యాయామి, ఆవాహయామి

విశ్వేశం జగత్సా క్షణమవ్యయమ్, సర్వపాపహరం దేవం కరణాపూర్ణమానసమ్,

చిత్రగుప్త యమ సూర్యనారాయణ దేవతాభ్యోనమ: ఆవాహనం సమర్పయామి

ఆసనం పరమం దివ్యం నవరత్న సమన్వితమ్,

సౌవర్ణప్రభయా యుక్తం ముక్తాప్రాలంబ శోభితమ్,

చిత్రగుప్త యమ సూర్యనారాయణ దేవతాభ్యోనమ: ఆసనమ్ సమర్పయామి

గంగాది పర్వ తీర్థేభ్య ఆనీతైర్నిర్మ లైర్జలై: పాద్యం గృహణ దేవేశ సర్వాభీష్ట ఫల ప్రద, చిత్రగుప్త యమ సూర్యనారాయణ దేవతాభ్యోనమ: పాదం సమర్పయామి గంగాజల సమానీతం దివ్య గంధై: సువాసితమ్, అర్ఘ్యం గృహాణ భగవాన్ సర్వపాప వ్యపోహికృత్, చిత్రగుప్త యమ సూర్యనారాయణ దేవతాభోయనమ: అర్ఘ్యం సమర్పయామి.

ఆచమ్యతాం మయా దత్తం కృష్ణాగోదావరీజలమ్, గృహీష్వాచమనం దేవ సర్వపాపనికృంతన. చిత్రగుప్తయమ సూర్యనారాయణ దేవతాభ్యోనమ: ఆచమనీయమ్. శర్కరాదధిసంయుక్తం మధుపర్క మిదం ప్రభో, అహం దాస్యామి దేవేశ గృహాణ సురసత్తమ. చిత్రగుప్తయమ సూర్యనారాయణ దేవతాభ్యోనమ: మధుపర్కమ్. స్నానం పంచామృతై ర్దివ్యైర్గంధాద్యై: సతిలోదకై:, నారికేళోదకైరిక్షురసై: కురుదయానిధే. చిత్రగుప్తయమ సూర్యనారాయణ దేవతాభ్యోనమ: పంచామృత స్నానమ్. గంగాగోదావరీకృష్ణాయమునానర్మదాజలై:, కావేరీ సింధుజైశ్చైవ స్నానం కురు మహామతే. చిత్రగుప్తయమ సూర్యనారాయణ దేవతాభ్యోనమ: శుద్ధోదక స్నానమ్. స్నానానంతరం ఆచమనీయం సమర్పయామి. వస్త్రయుగ్మం సదా శుభ్రం మనోహరమిదం శుభమ్, దదామి దేవదేవేశ భక్త్యాహం ప్రతిగృహ్యతామ్. చిత్రగుప్తయమ సూర్యనారాయణ దేవతాభ్యోనమ: వస్త్ర యుగ్మమ్. సర్వయజ్ఞోపవీతాని నానారత్న మయాని చ, ఉపవీతాని దాస్యామి గృహ్యతాం త్రిదివేశ్వర. చిత్రగుప్తయమ సూర్యనారాయణ దేవతాభ్యోనమ: యజ్ఞోపవీతమ్. గంధం కర్పూరసంయుక్తం కుంకుమాగరుసంయుతమ్, విలేపనం మయా దత్తం ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్. చిత్రగుప్తయమ సూర్యనారాయణ దేవతాభ్యోనమ: శ్రీగంధం సమ. రక్షాక్షతా ప్రదాస్యామి యమ!

సూర్య! నమోస్తుతే, శ్వేతవర్ణాంచిత్రగుప్త! దాస్యామి తవ చాక్షతాన్. చిత్రగుప్తయమ సూర్యనారాయణ దేవతాభ్యోనమ: అక్షతాన్. మల్లికా మాలతీపుష్పైశ్చంపకైర్వకుళై: శుభై: సర్వపాపక్షయార్థం తుయుష్మత్పూజాం కరోమ్యహమ్. చిత్రగుప్తయమ సూర్యనారాయణ దేవతాభ్యోనమ: పుష్పాణి పూజయామి.

**అథాంగపూజ :**

చిత్రగుప్త ధర్మరాజ సూర్యేభ్యో నమ: పాదౌ పూజయామి. యమ సర్వవందిత దివాకరేభ్యో నమ: గుల్ఫౌ, మృత్యు పావపుణ్య విభజన ప్రభాకరేభ్యోనమ: జంఘే. అంతకతేజోమయ భాస్క రేభ్యో నమ: జానునీ. వైవస్వత నిర్మలరూప జగన్నాథేభ్యోనమ: ఊరూ. కాల శ్వేతాంబర మిత్రభ్యోనమ: కటిమ్. సర్వభూతక్షయ సర్వశాస్త్ర విశారదాదిత్యేభ్యో నమ: నాభిమ్. ఔదుంబర విశాలవక్షో ద్యుమణిభ్యో నమ: వక్షస్థలమ్. రజనీ చరాజానుబాహు సుతీక్ష్ణేభ్యో నమ: బాహూన్. రక్తకంఠ సుగ్రీవ త్రైలోక్యనాథేభ్యో నమ: కంఠమ్. శ్మశాన నిలయ తేజోమయ తిమిరాపహరేభ్యో నమ: ముఖమ్. క్రూరచక్షు: పుణ్యమార్గ దివ్యచక్షుర్భ్యో నమ: నేత్రే. కపాలధారి కిరీటధారి భానుభ్యో నమ: శిర: యమయమ పుర్యధిష్ఠాన సూర్యనారాయణేభ్యో నమ: సర్వాణ్యంగాని.

**చిత్రగుప్త పూజ :**

చిత్రాయ నమ:
చిత్ర గుప్తాయ నమ:
యమభటాయ నమ:
మృత్యురూపిణే నమ:
కృష్ణాంగాయ నమ:
వికృతవదనాయ నమ:
క్రోధనాయ నమ:
క్రోధరూపాయ నమ:
భయంకరాయ యమపూజా నమ:
యమాయ నమ:
యమధర్మరాజాయ నమ:
యమునాభ్రాత్రే నమ:
కృతాంతాయ నమ:
కాలాయ నమ:
దండధరాయ నమ:
వైవస్వతాయ నమ:
అంతకాయ నమ:
శమనాయ నమ:
ధర్మరాజాయ నమ:
సూర్యపూజా.
సూర్యాయ నమ:
ఆదిత్యాయ నమ:
అర్కాయ నమ:
దివాకరాయ నమ:
ప్రభాకరాయ నమ:
విభాకరాయ నమ:
భాస్కరాయ నమ:
భాస్వతే నమ:
భానవే నమ:
వివస్వతే నమ:
హరిదశ్వాయ నమ:
మార్తాండాయ నమ:
గభస్తినే నమ:
ఖగాయ నమ:
అరవిందాక్షాయ నమ:
పిత్రే నమ:
ప్రపితామహాయ నమ:
స్వర్గద్వారాయ నమ:
ప్రజాద్వారాయ నమ:
మోక్షద్వారాయ నమ:
త్రివిష్టపాయ నమ:
దేవకర్త్రే నమ:
ప్రశాన్తాత్మనే నమ:
విశ్వతోముఖాయ నమ:
చరాచరాత్మనే నమ:
సూక్ష్మాత్మనే నమ:
మైత్రేయాయ నమ:
కరుణాయ నమ:
శ్రీ సూర్యనారాయణాయ నమ:
పూష్ణే నమ:
హిరణ్యగర్భాయ నమ:
మరీచయే నమ:
సవిత్రే నమ:

సూర్యాయ నమ:
ఆర్యమ్ణే నమ:
భగాయ నమ:
వివస్వతే నమ:
దీప్తాంశవే నమ:
శుచయే నమ:
త్వష్టే నమ:
పూష్ణే నమ:
అర్కాయ నమ:
సవిత్రే నమ:
రవయే నమ:
గభస్తినే నమ:
అజాయ నమ:
కాలాయ నమ:
మృత్యవే నమ:
ధాత్రే నమ:
ప్రభాకరాయ నమ:
పృథ్వివై నమ:
అద్భ్యో నమ:
తేజసే నమ:
వాయవే నమ:
ఖగాయ నమ:
పరాయణాయ నమ:
సోమాయ నమ:
బృహస్పతయే నమ:
శుక్రాయ నమ:
బుధమయాయ నమ:
అంగారకాయ నమ:
ఇంద్రాయ నమ:
కాషాయై నమ:
ముహూర్తాయ నమ:
పక్షాయ నమ:
మాసాయ నమ:
ఋతవే నమ:
సంవత్సరాయ నమ:
అశ్వత్థాయ నమ:
శౌరయే నమ:

శనైశ్చరాయ నమ:
బ్రహ్మణే నమ:
విష్ణవే నమ:
రుద్రాయ నమ:
స్కంధాయ నమ:
వైశ్రవణాయ నమ:
యమాయ నమ:
వైద్యుతాయ నమ:
జఠరాయ నమ:
అగ్నయే నమ:
ఇంధనాయ నమ:
తేజసాం పతయే
ధర్మధ్వజాయ నమ:
వేదకర్త్రే నమ:
వేదాంగాయ నమ:
వేదవాహనాయ నమ:
కృతాయ నమ:
త్రేతాయ నమ:
ద్వాపరాయ నమ:
కలయే నమ:
సర్వామరాశ్రయాయ నమ:
కాలాయ నమ:
కామదాయ నమ:
సర్వతోముఖాయ నమ:
జయాయ నమ:
విశాలాయ నమ:
వరదాయ నమ:
శ్రీఘ్రాయ నమ:
ప్రాణధారణాయ నమ:
కాలచక్రాయ నమ:
విభావసవే నమ:
పురుషాయ నమ:
శాశ్వతాయ నమ:
యోగినే నమ:
వ్యక్తావ్యక్తాయ నమ:
సనాతనాయ నమ:
లోకాధ్యక్షాయ నమ:

సురాధ్యక్షాయ నమ:
విశ్వకర్మిణే నమ:
తమోనుదే నమ:
వరుణాయ నమ:
సాగరాంశవే నమ:
జీమూతాయ నమ:
అవిఘ్నే నమ:
భూతాశ్రయాయ నమ:
భూతపతయే నమ:
సర్వభూతనిషేవితాయ నమ:
ద్యుమణయే నమ:
సువర్ణాయ నమ:
భూతాదయే నమ:
ధన్వంతరయే నమ:
ధూమకేతవే నమ:
ఆదిదేవాయ నమ:
అదితే: సుతాయ నమ:
ద్వాదశాత్మనే నమ:
అథ శివసహస్రనామ పూజాం కూర్యాత్.

**కేతు కవచ:**

అస్యశ్రీ కేతు కవచ స్తోత్ర మహామంత్రస్య పురందరఋషి: అనుష్టుప్ఛంద: కేతుర్దేవతా, మమ కేతు గ్రహప్రసాద సిద్ధ్యర్థే జపే వినియోగ:, రామిత్యాది షడంగ హృదయాదిన్యాస:

**కరన్యాసము**

రాం అంగుష్టాభ్యాం నమ:
రీం తర్జనీభ్యాం నమ:
రూం మధ్యమాభ్యాం నమ:
రైం అనామికాభ్యాం నమ:
రౌం కనిష్ఠికాభ్యాం నమ:
ర: కరతలకరపృష్ఠాభ్యాం నమ:

**అంగన్యాసము**

రాం హృదయామ నమ:
రీం శిరసే స్వాహా
రూం శిఖాయై వషట్
రైం కవచాయహుమ్
రౌం నేత్రత్రయాయ వౌషట్
ర: అస్త్రాయఫట్
భూర్భువస్సువరోమితి దిగ్బంధ:

**ధ్యానమ్**

ధ్రూమవర్ణం ధ్వజాకారం ద్విభుజం వరదాంగదమ్,
చిత్రాంబరధరం కేతుంచిత్ర గంధాను లేపనమ్,
వైడూర్యాభరణం చైవ వైడూర్య మకుటం ఫణిమ్,
చిత్రం కసాథి కరసం మేరుం చైవా ప్రదక్షిణమ్,
కేతు కరాళ వదనం చిత్రవర్ణం కిరీటినమ్,
ప్రణమామి సదాదేవం ధ్వజాకారం గ్రహేశ్వరమ్,
చిత్రవర్ణ శ్శిర: పాతు ఫాలం మే ధూమ్రవర్ణక:
పాతు నేత్రేపింగళాక్ష: శ్రుతీమే రక్తలోచన:
ఘ్రాణం పాతు సువర్ణాభో ద్విభూజం సింహికాసుత:,
పాతు కంఠం చమే కేతు: స్కంధౌ పాతు గ్రహాధిప:,
బాహూ పాతు సురశ్రేష్ఠ: కుక్షిం పాతు మహొరగ:
సింహాసన: కటింపాతు మధ్యం పాతు మహాసుర:
ఊరూ పాతు మహాశీర్షో జానునీచ ప్రకోపన:
పాతు పాదౌ చ మే రౌద్ర: సర్వాంగం రవిమర్దక:

**ఫలశ్రుతి:**

ఇదం చ కవచం దివ్యం సర్వ రోగవినాశనమ్,
సర్వ దు:ఖవినాశం చ సత్యమేతన్న సంశయ:
ఇది పాద్మే పురుణే కేతు కవచ:
శ్రీ కేత్వష్టోత్తర శతనామావళి:
ఓం కేతవమే నమ:
ఓం స్థూలశిరసే నమ:
ఓం శిరోమాత్రయా నమ:
ఓం ధ్వజాకృతయే నమ:
ఓం నవమగ్రహాయ నమ:
ఓం సింహికాసురీసంభూతాయ నమ:
ఓం మహాభీతికరాయ నమ:
ఓం చిత్రవర్ణాయ నమ:
ఓం పింగళాక్షాయ నమ:
ఓం ఫలధూమ్రసంకాశాయ నమ:
ఓం మహోరగాయ నమ:
ఓం రక్తనేత్రాయ నమ:
ఓం చిత్రకారిణే నమ:
ఓం మహాసురాయ నమ:
ఓం తీవ్రకోపాయ నమ:
ఓం కోపనిధయే నమ:

ఓం పాపకంటకాయ నమ:
ఓం తీక్ష్ణదంష్ట్రాయ నమ:
ఓం ఛాయాగ్రహాయ నమ:
ఓం అంత్యగ్రహాయ నమ:
ఓం మహాశీర్షాయ నమ:
ఓం సూర్యారయే నమ:
ఓం పుష్పవద్గ్ర హణే నమ:
ఓం వరహస్తాయ నమ:
ఓం గదాపాణయే నమ:
ఓం చిత్రశుభ్రధరాయ నమ:
ఓం చిత్రరథాయ నమ:
ఓం చిత్రధ్వజపతాకాయ నమ:
ఓం కుళుత్థభక్షకాయ నమ:
ఓం వైడూర్యాభరణాయ నమ:
ఓం ఉత్పాతజనకాయ నమ:
ఓం శిఖినేంధనాయ నమ:
ఓం శుక్రమిత్రాయ నమ:
ఓం మందసఖాయ నమ:
ఓం అంతర్వేదీశ్వరాయ నమ:
ఓం జైమినీగోత్రజాయ నమ:
ఓం చిత్రగుప్తాత్మనే నమ:
ఓం దక్షిణాభిముఖాయ నమ:
ఓం ఘనవర్ణాయ నమ:
ఓం ఘోరాయ నమ:
ఓం ముకుంధవరప్రదాయ నమ:
ఓం మహాసుర కులోద్భవాయ నమ:
ఓం లంబదేహాయ నమ:
ఓం శిఖినే నమ:
ఓం ఉత్పాతరూపధరాయ నమ:
ఓం మృత్యుపుత్రాయ నమ:
ఓం కాలాగ్నిసన్నిభాయ నమ:
ఓం నరపీఠకాయ నమ:
ఓం సర్వోపద్రవకారకాయ నమ:
ఓం వ్యాధినాశకరాయ నమ:
ఓం అనలాయ నమ:
ఓం గ్రహణకారిణే నమ:
ఓం చిత్రప్రసూతాయ నమ:

ఓం అదృశ్యాయ నమ:
ఓం అపసవ్యప్రచారిణే నమ:
ఓం నవమేపాపదాయ నమ:
ఓం ఉపరాగగోచరాయ నమ:
ఓం పంచమేశోకదాయ నమ:
ఓం పురుషకర్మణే నమ:
ఓం తురీయస్థేసుఖప్రదాయ నమ:
ఓం తృతీయేవైరదాయ నమ:
ఓం పాపగ్రహాయ నమ:
ఓం స్ఫోటకారకాయ నమ:
ఓం ప్రాణనాథాయ నమ:
ఓం పంచమే శ్రమకారకాయ నమ:
ఓం ద్వితీయే స్ఫుటవత్రదాయ నమ:
ఓం విషాకులితవక్త్రాయ నమ:
ఓం కామరూపిణే నమ:
ఓం చతుర్థే మాతృనాశకాయ నమ:
ఓం నవమేపితృనాశకాయ నమ:
ఓం అంతేవైర ప్రదాయ నమ:
ఓం సింహదంతాయ నమ:
ఓం షష్ఠే అన్సృత వతే నమ:
ఓం సుతానందనబంధకాయ నమ:
ఓం సర్పాక్షికాతాయ నమ:
ఓం కర్మరాశ్యుద్భవాయ నమ:
ఓం ఉపాంతేకీర్తిదాయ నమ:
ఓం సప్తమేకలహప్రదాయ నమ:
ఓం ఊర్ధ్వమూర్ధజాయ నమ:
ఓం అనంగాయ నమ:
ఓం అష్టమేవ్యాధికర్త్రే నమ:
ఓం ధనే బహుసుఖప్రదాయ నమ:
ఓం జననే రోగదాయ నమ:
ఓం గృహోత్తంసాయ నమ:
ఓం అశేషజనపూజితాయ నమ:
ఓం పాపదృష్టయే నమ:
ఓం ఖేచరాయ నమ:
ఓం శాంభవాయ నమ:
ఓం నటాయ నమ:
ఓం శాశ్వతాయ నమ:

ఓం శుభాశుభఫలప్రదాయ సుధాపాయినే నమ:
ఓం ధూమ్రాయ నమ:
ఓం సింహాసనాయ నమ:
ఓం రవీందుద్యుతిశమనాయ నమ:
ఓం అజితాయ నమ:
ఓం విచిత్రకపోలస్యందనాయ నమ:
ఓం భక్తవత్సలాయ నమ:
ఓం కరాళవదనాయ నమ:
ఓం రక్తలోచనాయ నమ:
ఓం పింగలాక్షాయ నమ:
ఓం విదాహకాయ నమ:
ఓం భక్తరక్షకాయ నమ:
ఓం భక్తాభీష్టఫలప్రదాయ నమ:
ఓం కేతుమూర్తయే నమ:
ఓం కపిలాక్షాయ నమ:
ఓం కాలాగ్నిసన్నిభాయ నమ:
ఓం హిమగర్భాయ నమ:
ఓం శ్రీకేతవే నమ:
ఓం ఇతి కేత్వష్టోత్తర శతనామావళి: సమాప్తా.

వతిస్పతిరసైర్దివ్యై ర్నానాగంధై స్సుసంయుత:, ఆఘ్రేయ: సర్వదేవాసాం దూపోయం ప్రతిగృహ్యాతామ్. దూపమాఘ్రంపయామి. సాజ్యం.. తిమిరాపహమ్. దీపం దర్శయామి. నైవేద్యం షడ్రసోపేతం మాషాపూపసమన్వితమ్, కదళీ నారికేళైశ్చ ఫలై రిక్షుసముద్భవై:, మహానై వేద్యమ్. తాంబూలం చూర్ణ సంయుక్తం పూగాఫలసమన్వితమ్. దాస్యామి దేవప్రీత్యర్థం సర్వకామ్యార్థసిద్ధయే. చిత్రగుప్తయమ సూర్యనారాయణ దేవతాభ్యోనమ: తాంబూలమ్. ధర్మరాజ నమస్తేస్తు చిత్రగుప్తాయ తేనమ:, ధర్మమార్గప్రబోధార్థం ప్రీత్యర్థం ప్రతిగృహ్యోతామ్. నీరాజనమ్.

చంపకైర్జాజిపున్నాగై: కేతకీకరవీరకై: కమలై: కుముదై: పుష్పై: ప్రీత్యర్థం పూజయామ్యహమ్. సువర్ణపుష్పం సమర్పయామి. యానికానిచపాపాని జ్ఞాతాజ్ఞాత కృతానిచ , తాని సర్వాణి నశ్యంతి ప్రదక్షిణాయాం పదే పదే. తస్మాత్కారుణ్యభావేన రక్షరక్ష దివాకర. చిత్రగుప్తయమ సూర్యనారాయణ దేవతాభ్యోనమ: ఆత్మప్రదక్షిననమస్కారాన్. యమాయ ధర్మరాజాయ మృత్యవే చాన్తకాయ చ, వైవస్వతాయ కాలాయ సర్వభూతక్షయాయ చ. యమాయ నమ: పునరర్ఘ్యమ్. ఇత్థం త్రీణి. ఔదుంబరాయ దధ్నాయ నీలాయ పరమేష్ఠినే, వృకోదరాయ చిత్రాయ చిత్రగుప్తాయ వై నమ:. చిత్రగుప్తాయ నమ: పునరర్ఘ్యమ్. ఏవంత్రీణి. దివాకర నమస్తుభ్యం తాపం నాశయ భాస్కర, త్రయీమయ త్వ విశ్వాత్మక్ గృహాణార్ఘ్యం నమోస్తుతే. శ్రీ సూర్యనారాయణస్వామినే నమ: పునరర్ఘ్యమ్. యస్యస్మృత్యాచ.. వరదో భవతు. తత్సర్వం శ్రీ కృష్ణార్పణమస్తు. ఇతి పూజావిధానం సమాప్తమ్.

## చిత్రగుప్త వ్రత కథ

నైమిశారణ్యంబున నున్న ఋషులందఱు తమ యాశ్రమంబున కేతెంచిన సూతమహామునిని శాస్త్ర ప్రకారంబున పూజించి, “ఓ మహాత్మా! సకలజనులకు ఉపకారంబై యన్ని కోర్కుల నొసంగునట్టియొక వ్రతమును జెప్పు “మనియడుగంగా సూతుడు మునీంద్రుల కిట్లయనియె. ‘ఓ మునులారా! వ్రతంబులలో నెల్ల నుత్తమంబగు చిత్రగుప్తవ్రతం బనునొక్క వ్రతంబు గలదు. ఇది సకలపాపంబుల బోగొట్టి సకలసంపదల నొసంగునది. ముఖ్యముగా స్త్రీలకు సకలసంపదల నొసంగునది. ఈ చిత్రగుప్త వ్రతంబును చైత్ర మాసంబున జేయదగును. చిత్రగుప్తుడు గొప్ప తెలివికాడు. ఇతడు యముని సమీపమున నెల్లపుడుండి జనుల యొక్క పుణ్యపాపములను తాటాకు పుస్తకమున వ్రాసి, యా పాపపుణ్యములను యమునకు వినిపించుచుండును. కావున నతని దయను సంపాదించుటకై చిత్రగుప్త వ్రతంబు సేయవలయును. దీనింగూర్చి యొక్క యితియాసంబు చెప్పెద. ఒకప్పుడు కుమారస్వామి వినయవిమ్రుడై చేతులు జోడించి, కైలాసశిఖరంబున రత్న సింహాసనమున గూర్చుండియున్న శంకరుంగూర్చి ‘‘ఓ తండ్రీ! మానవలోకంబున జనులు కామక్రోధాదిదుర్గుణములచే బీడితులై దారిద్రదు:ఖముచే బాపకృత్యంబుల నొనరించుచుందురు. వీరి కెట్లు యమబాధగలుగుకుండునో, యట్టి వ్రతంబు నొక్కదానిని లోకానుగ్రహము నిమిత్తము తెలియజేయు” మని యడుగంగా, మహాదేవుడు తన పుత్రునితో నిట్లనియె’ వత్సా! పురాతనంబైన యొక్క యితి హాసంబు వివరించెద నాలకింపుము. ద్విజవర్యుండను నొక్క బ్రాహ్మణుండుండెను. అతడు స్నానసంధ్యాదికృత్యములను వదిలి, యన్ని శాస్త్రములను వదలి, వేదములను, బ్రాహ్మణులను నిందించుచు, పాపకృత్యముల నొసరించుచుండువాడు. పొరుగిండ్లగూడ దినువాడు. తానొక్క కాసైన నొక్కని కియ్యడు. అయననూ, ఆ బ్రాహ్మణుడు భోజనమునకు ముందు ‘చిత్రాయ’ ‘చిత్రగుప్తాయ’ ‘యమరూపధరాయ’ అని చెప్పుచు చిత్రగుప్తునికి మూడు బలులు వేయువాడు. అతని భార్య సోమ ఆదియు గడుజెడ్డది. అది పెనిమిటిమాట వినదు. చెప్పినపని చేయదు. అత్తమామలను బ్రతిదినము తిట్టి పోయుచుండును. అది యించు కపుణ్యమయిన నొకప్పుడైనను చేయలేదు; గాని, అది యెల్లప్పుడు డెన్నియో పాపంబులు నేసినదియే యయినను. ఆ బ్రాహ్మణుడు తన భార్యను దగ్గఱనుంచికొని యా వ్రతంబు వేసినవాడు గావున దానికిని ఆ ఫలంబు గలిగెను. వారిట్లు కొంతకాలము భూలోకంబుననుండి కాలగతి నొందిరి. అంత యమదూతలు వచ్చి వారిందోడ్కొనిపోయి, ‘‘యయ్యా! వీరెప్పుడు పాపాత్ములు. ఒకప్పుడయినను పుణ్యమన్నమాట యెఱుగ”రని యమునితో విన్నవించిరి. తర్వాత యముడు చిత్రగుప్తుని బిలిచి, “వీరి యిరువురి పుణ్యపాపములను జూచి చెప్పు” మని యానతిచ్చెను. అంతట నతడు లెక్క పుస్తకము విప్పి యొక్కొక్క యాకును జూచి, తమకు వారు బ్రతిదినము నిచ్చు బలుల, పత్రమునందు జూచి, జ్ఞప్తికి దెచ్చుకొని తలయించి యమునికి మ్రొక్కుచు నిట్లనెను. ‘ఓ ప్రభూ! యీ బ్రాహ్మణుని పుణ్యపాపకర్మముల విషయమున మన మాలోచింప వలసియున్నది. వీరివత్రములం దెక్కడను బాపమే యున్నది. కాని, ఒక్కచోట నైన నించుకైనను ఋణ్య మనుమాట వ్రాసినట్లు కానను. ఆయినను, అతని పావములన్నియు నున్నలుగా జుట్టబడియున్నవి. నాకు గారణము తెలియకున్నది. నే నది తెలియకున్నందులకు క్షమింపగోరెదను’ అని చెప్పి యాతడూఱకుండెను. యముడును, వారి పుణ్యవిశేషము నాలోచించి తెలిసికొని, వారిని వైకుంఠమునకు బంపివేసెను. ఓ కుమారా! యీ వ్రతమహిమంబు చెప్ప నా తరంబుగాదు.

లోకంబున మానవు లీవ్రతంబు గాక, యితరవ్రతంబు లెన్ని యేనియుం జేసినను, వారికి స్వర్గలోకప్రాప్తియున్నదో లేదో యని సంశయింపవలసియున్నది. ఓ షణ్ముఖా! దీనికై యొక్క యితిహాసంబు సెప్పెద నాలకింపుము. దాన నీకు మనస్సున గలిగిన సందియములు పాయును. ఒక పట్టణమున సకల శాస్త్రముల నెఱింగిన కేశవుడనెడి యొక్క విప్రుడు గలడు. అతని భార్య పేరు సుశీల. ఆమె పతి భక్తి గలిగి, పుత్రపౌత్ర సంపదంబిడిసి, పెక్కు నోములాచరించుచు, సకల యాగంబుల ఫలంబుల నొందుచుండెను. ఒక్క నాడా సుశీల జ్వరపీడితురాలై యకస్మాత్తుగా మృతినొందెను. దానిని యమభటులు యముని సన్నిధికిందోడ్కొని పోయి. "అయ్యా! యామెను మేము బహుప్రయాసముతో బట్టి తెచ్చితిమి" అని విన్నవించిరి. అంతట యముడా సుశీలను స్వర్గపువాకిళ్లు మూసి, పాపులుండు తావునకు గొనిపొండని యానతిచ్చెను. అంతట సుశీల, "యమధర్మరాజా! విడువక ప్రతి శుశ్రూష చేయుచు నోములు నోచుకొనుచు గాలంబుపుచ్చున న్నేల దయలేక పాపులుండు తావునకు బంపదలచితివి? ఇది న్యాయమా?" అని యమునడుగంగా, యముడు సుశీలం జూచి, 'ఓ వనితా! నీవు చెప్పిన వెల్ల వాస్తవమే. అయినను, నీవు చిత్రగుప్త వ్రతంబు సేయవైతివి; కావున నిన్ను నా దూతలు నా పురంబునకు బట్టి తెచ్చి'రని చెప్పగా, ఆ సుశీల యముని గూర్చి 'యా వ్రతంబు సేసిన నేమి ఫలము? ఏమి విధానము? ఏ దేవత బూజింపవలయును? వివరింపుము'' అయి యడుగంగా యముడా సుశీల కిట్లనెను. "ఓ సుశీలా! మాఘ మాస శుక్ల పక్షమున, సప్తమినాడు సూర్యుండు మకరరాశి ప్రవిష్టుండై యుండగా, తులవారు లేచి చన్నీట మునిగి, స్నానాద్యనుష్ఠానములం దీర్చుకొని, స్వగృహంబున దూర్పువైపున నలికి, ముగ్గులు వెట్టి, యమ, చిత్రగుప్త, సూర్యనారాయణస్వాములను బంగారు ప్రతిమలు చేయించి 'యమాయ సోమం' 'సచిత్ర చిత్రం' 'ఆకృష్ణేన రజసా' అను మంత్రములతో వరుసగా నావహించి, షోడశోపచార పూజలను సేయవలయును. ఇట్లు ప్రతి సంక్రమణమునాడును పూజసల్పి, యాయా మంత్రముల చేతనే యర్ఘ్యము విడువవలెను. ఇట్లు పంద్రెండు నెలలు చేసి, మొదటనో, నడుమనో, కడనో యుద్యాపన చేయవలయును. ఉద్యాపన చేయుటకు ముందు షష్ఠినాడుపవాసము సల్పి, రేయి కలశస్థాపనము చేయవలయును. గణపతిపూజ, పుణ్యాహ వాచనము చేసి, మంటపము నిర్మించి, యయిదు కుంచముల బియ్యము పోసి, యందు అష్టదళపద్మము లిఖించి, దానిపై మంచియైదు రాగికలశములను నునిచి, వానిపై నూతన వస్త్రముల నుంచి, వానియందు బ్రహ్మాది పంచపాలకులను, ఇంద్రాది దిక్పాలకులను, బ్రహ్మను నావహించి, తర్వాత నడుమ యముని, యముని కుడివైపున చిత్రగుప్తుని, ఎడమ వైపున సూర్యుని నావహించి, యముని ఎఱ్ఱని వస్త్రము, నాలుగు భుజములు గలిగి, చేత దండాయుధమును ధరించినట్లు నావహించి, యా యా మంత్రములతో విధివత్తుగా బూజింపవలెను. చిత్రగుప్తుని ప్రక్కను వెండి తాటాకును, బంగారు గంటమును నుంచి యతనిం బూజింపవలెను. ముత్తుము వడ్లు గంపలో బోసి, యా గంప మీద నూతన వస్త్రము వఱచి, యమ చిత్రగుప్త సూర్యనారాయణ ప్రతిమల నుంచి రాత్రి నాలుగు జాములు పూజించి, జాగరణము చేయవలయును. సప్తమినాడు ఉదయము లేచి, స్నానసంధ్యాది నిత్య కర్మలు దీర్చుకని, శక్తికొలదిని పూజించి, బ్రాహ్మణులను వరియించి, క్షీరాదితర్పణము, 108 సార్లు సమిదాజ్యచరు హోమంబు గావించి, జయాదిహోమము, పూర్ణాహుతి చేయింపవలయును. ఎర్రగంధము, ఎర్రయక్షతలు, ఎర్రపువ్వులతో పూజింపవలయును, తర్వాత గోదానంబు సేయవలయును. పిదప దశదాన, షోడశమహాదానంబులును జేసి, యమ చిత్రగుప్త సూర్య ప్రతిమలను బ్రాహ్మణుల కొసంగి, వేదవేదాంగ పారగులగు ముప్పదుగురు బ్రాహ్మణులకు భక్ష్యభోజ్యఘృతాదులతో గూడిన మృష్టాన్న భోజనంబుల చేదనివినొందించి, ధ్యానపుగంపను దానిమీది వస్త్రముతోడ పురోహితునకు దానం బియ్యవలయును. ఈ వ్రతంబును యథావిధిగా నాచరింపువారి కెన్నడు నరకప్రాప్తి లేదు. ఓ సుశీలా! నీవు భూలోకం బేగియీ వ్రతంబొనర్చి, భర్తతో స్వర్గమున సుఖంబుండుము' అని చెప్పగా, సుశీల యా చిత్రగుప్త వ్రతం బొనర్చి, స్వర్గంబునకుపోయెను అని ఈశ్వరుడు చెప్పినమాట విని, కుమారుండును నీవ్రతం బొనరించెను. "ఓ మునిపుంగవులారా! మీరును ఈ వ్రతంబు సేయుడు" అని సూతమునీంద్రుండు మునుల కందరకును చిత్రగుప్త వ్రతమహిమంబు వినిపించెను. ఈ కథ విన్నవారును, చదివిన వారును పాపంబుల నుండి తొలగి, మోక్షమునొందుదురు.